ప్రజలే ప్రభువులు

# ప్రజారాజ్యం

లోక్‌సత్తా 'ఇ' సమాచారపత్రం

సంపుటి : 1
సంచిక : 4
ఫిబ్రవరి 16-28,2006

# అధికారం, బాధ్యత యువతరానికిస్తేనే దేశాభివృద్ధి

## నల్లగొండ జిల్లా ప్రజారాజ్యం సభలలో డాక్టర్ జయప్రకాష్ నారాయణ్

### మిర్యాలగూడ

అధికారం, బాధ్యతలను యువతరానికి అప్పగిస్తేనే దేశాభివృద్ధి వేగవంతంగా జరుగుతుందని లోక్‌సత్తా జాతీయ సమన్వయకర్త డాక్టర్ జయప్రకాష్ నారాయణ్ అన్నారు. శాంతినికేతన్ కళాశాలలో జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ సమాజ నిర్మాణంలో యువత కీలకపాత్ర వహించాల్సిన సమయం ఆసన్నమైందని అన్నారు. కొత్త రాజకీయాల నిర్మాణానికి యువత కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు. సమాజ నిర్మాణం కోసం పనిచేసే వారు ముఖ్యం కాని, వారి హోదాలు ముఖ్యం కాదని ఆయన చెప్పారు. వ్యవసాయ ఉత్పత్తులకు అదనపు విలువను చేకూర్చాలని ఆయన ఆకాంక్షించారు. విద్యుత్ రంగంను పరిశీలించేందుకు లోక్‌సత్తా ఒక గ్రామాన్ని దత్తత తీసుకుని ఆదర్శవంతంగా పనిచేయిస్తోందని ఆయన చెప్పారు.

రాష్ట్ర కార్యదర్శి కోదండరామారావు మాట్లాడుతూ రాజకీయం అంటరానివృత్తిగా మారిందని అది సరికాదని చెప్పారు. నిత్యజీవితం రాజకీయాలతో ముడిపడి ఉందని, మన అభివృద్ధికోసమే రాజకీయం ఏర్పాటు చేసుకున్నామని ఆయన చెప్పారు. అవినీతితో నిండిన రాజకీయాలను ప్రక్షాళన చేయాల్సిన బాధ్యత కూడా పౌరులపైనే ఉందని ఆయన చెప్పారు. కార్యక్రమంలో జోనల్‌కో ఆర్డినేటర్ టి. ఎల్.నరసింహారావు, జిల్లా అధ్యక్షుడు డాక్టర్ రామయ్య, కార్యదర్శి విజయేందర్‌రెడ్డి, ఉపాధ్యక్షుడు పోలగాని వెంకటేశ్వర్లు, రంగా శ్రీనివాస్, కొణతల కృష్ణారెడ్డి, జూకంటి సునంద తదితరులు పాల్గొన్నారు.

### నల్లగొండ

జిల్లా కేంద్రంలో ఫిబ్రవరి 6న సాయంత్రం 6 గంటలకు స్థానిక టౌన్‌షల్‌లో ఏర్పాటు చేసిన "ప్రజారాజ్య"- స్థానిక నాయకత్వం" అనే అంశంపైన నిర్వహించిన సదస్సులో ముఖ్య అతిథిగా పాల్గొని రాజకీయ పార్టీల సంస్కృతి మారినప్పుడే దేశం అభివృద్ధి చెందుతుందని, రాజకీయాల్లో నీతి నిజాయితీగా వామపక్షాలు తమ బాధ్యతలను నిరూపిస్తున్నాయి. నేటి సమాజంలో రాజకీయా పార్టీల తీరుపట్ల వ్యతిరేకత వ్యక్తమౌతుందని, దేశంలో పెరుగుతున్న అవినీతిని బట్టి నూతన చట్టాలు వస్తున్నాయని అన్నారు.

జోనల్ కో-ఆర్డినేటర్ టి.సి. నర్సింహారావు, అధ్యక్షతన జరిగింది. ఇంక సదస్సులో లోక్‌సత్తాకు ఆర్థికంగాను ఉద్యమాన్ని విస్తరించడంలో విశేష కృషి చేసిన విద్యావేత్త చిన్నా వెంకట్ రెడ్డి, పులిజాల రాంమోహన్‌రావు, జిల్లా లోక్‌సత్తా కార్యదర్శి విజయేందర్‌రెడ్డి, జిల్లా అధ్యక్షులు డా॥ రామయ్య, మదుసూధన్‌రావు, ఉపాధ్యక్షులు శశిధర్, రాంరెడ్డి, తదితరలు మరియు సభలు పట్టణ ప్రజలు, మేధావులు, విద్యార్థిని విద్యార్థులు, డాక్టర్లు, నూయర్ల వివిధ సంఘాల ప్రతినిధులు, పాల్గొని సదస్సును జయప్రదం చేశారు.

చిట్యాల మండలకేంద్రంలో స్థానిక జెడ్.పి.హెచ్.ఎస్. హైస్కూల్‌లో జరిగిన సదస్సుకు ముఖ్య అతిధిగా పాల్గొని జె.పి. గారు ప్రసంగించారు చిట్యాల మండల అధ్యక్షులు ఎ.సి. రెడ్డి బుచ్చిరెడ్డి అధ్యక్షతన జరిగిన సదస్సులు జిల్లా అధ్యక్షుడు డా॥ రామయ్య, జోనల్ కో-ఆర్డినేటర్ టి.సి. నర్సింగరావు, చిట్యాల పట్టణ అధ్యక్షులు కె. హన్మంతు పి. సత్యనారాయణ, ఎ. భాస్కర్‌రెడ్డి వి. వెంకటేశ్వర్లు, సుదర్శన్, వి. పాండురెడ్డి, డి. బ్రహ్మాచారి, తదితరులు పాల్గొన్నవారిలో ఉన్నారు.

జిల్లాలో దామరచర్ల, సూర్యాపేట, చిట్యాల మండలకేంద్రాలలో జరిగిన బహిరంగ సభలలో కూడా డా॥ జయప్రకాష్ నారాయణ్ ముఖ్య అతిధిగా పాల్గొని ప్రసంగించారు.

# అందరికీ విద్య, ఆరోగ్యం, ఉపాధి కోసమే ప్రజారాజ్యం

**వినుకొండ**

సమాజంలో ప్రతి ఒక్కరికి విద్య ఉపాధి, ఆరోగ్యం కల్పించాలనేదే లోక్‌సత్తా లక్ష్యమని లోక్‌సత్తా జాతీయ సమన్వయ కర్త డాక్టర్ జయప్రకాష్ నారాయణ్ అన్నారు. "ప్రజారాజ్యం కోసం రాజకీయ సంస్కృతి మారాలి". అనే నినాదంతో గుంటూరు జిల్లా వినుకొండ శివయ్యస్థూపం సెంటర్ లో జిల్లా సహాయ కార్యదర్శి జుజ్జూరి ఐరామ్మూర్తి అధ్యక్షతన బహిరంగ సభజరిగింది. సుమారు అయిదువేల మంది ప్రజలు తరలివచ్చిన ఈ సభలో ముఖ్య అతిథిగా పాల్గొన్న జయప్రకాష్ నారాయణ్ మాట్లాడుతూ నైపుణ్యం లేని విద్యతో ఉపాధి లభించక లక్షలాదిమంది యువకులు పొట్టచేతబట్టుకుని నిరుద్యోగులుగా మిగిలిపోయారన్నారు. ప్రభుత్వాలు విద్య, వైద్యం, ఉపాధి రంగాలను నిర్లక్ష్యం చేస్తున్నాయన్నారు. ఉపాధికి ఉపకరించని విద్యావిధానం మారాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందన్నారు. ప్రస్తుతం రాజకీయ ముసుగులో దోపిడి జరుగుతుందన్నారు. ప్రజలు వేసిన ఓట్లతో సీట్లలో కూర్చున్న ప్రజప్రతినిధులు స్వలాభం చూసుకుంటూ కోట్లాది రూపాయలు కొల్లగొడుతూ ప్రజలపై కర్రపెత్తనం చెలాయించడం బాధాకరమన్నారు. ప్రభుత్వ పాఠశాలలపై ప్రజలకు నానాటికీ నమ్మకం సన్నగిల్లిపోతుందని, ప్రాథమిక విద్యలో విద్యార్థులకు కనీస పరిజ్ఞానం లేకపోవడం దారుణమన్నారు. ప్రభుత్వ వైద్యశాలల్లో సిబ్బంది సరిపడాలేరని, వైద్యసేవలు నామమాత్రంగా కూడా అందడం లేదని, మందుల సరఫరా మచ్చుకైనాకానరావడం లేదన్నారు. నేటి సమాజంలో లక్షలాది కుటుంబాలు అనారోగ్యంతో మగ్గుతూ వైద్య సేవలందక వీధిన పడుతున్నాయన్నారు. ప్రైవేటు వైద్యశాలల్లో అనవసర వైద్య పరీక్షల పేరిట డబ్బులను ప్రజలనుంచి దోచుకుంటూన్నారని జయప్రకాష్ నారాయణ ఆవేదన వ్యక్తం చేశారు. విదేశాల్లో విద్య, ఆరోగ్యం అంశాలపై అక్కడి మీడియా ప్రతిరోజు ప్రజల్లో చైతన్యం కల్పిస్తున్నాయని స్వదేశీ మీడియా కూడా ఆ బాటలో పయనిస్తే ప్రజలకు మార్గదర్శకంగా ఉంటుందన్నారు. మహిళలు వంటింటికే పరిమితం కాకుండా సమాజమార్పునకు తమవంతు పాత్రను నిర్వర్తించాలన్నారు. నేటి సమాజంలో రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధరలు లేకపోవడం దారుణమన్నారు. పంట ఉత్పత్తులకు గిట్టుబాటు ధరలు లేక అప్పుల్లోకూరుకుపోయిన అన్నదాతలు ఆత్మహత్యలు చేసుకున్న సమయాన పాలకులు మొసలికన్నీరు కారుస్తున్నారన్నారు. సహకార రంగాన్ని పాలకవర్గాలు నిర్వీర్యం చేసాయని ఆయన ధ్వజమెత్తారు. ప్రస్తుతం లాభాల బాటలో నడుస్తున్న గుంటూరు జిల్లాలోని సంగం డెయిరీ, విశాఖ డెయిరీ, కృష్ణ డెయిరీల నష్టపరిచేందుకు రాష్ట్ర ప్రభుత్వం పూనుకుందన్నారు.

**ప్రజారాజ్యం సభలలో**
**డా॥ జయప్రకాష్ నారాయణ**

నష్టాల బాటన నడిచే డెయిరీలను బాగుచేసేందుకు నడుం బిగించని పాలకులకు లాభాల బాటన నడిచే డెయిరీలను హస్తగతం చేసుకునే హక్కు ఎక్కడినుంచి వచ్చిందని జయప్రకాష్ నారాయణ్ ప్రశ్నించారు. పాలకుల ఆగడాలను ఆరికట్టేందుకు ప్రజానీకం జాగృతమై ప్రజాస్వామ్య పద్ధతిలో ఉద్యమించాల్సిన సమయం ఆసన్నమైందన్నారు. రాజకీయాల కతీతంగా ఆత్మగౌరవం కోసం ప్రజలు పోరాటం చేస్తే రాజకీయ సంస్కృతి మారుతుందన్నారు. ప్రజలు భయాన్ని, అజ్ఞానాన్ని, భేషజాన్ని విడనాడి సమాజమార్పుకు నడుం బిగిస్తే పాలకులు తమ విధానాలను మార్చుకుంటారని డాక్టర్ జయప్రకాష్ నారాయణ్ పేర్కొన్నారు. సభలో లోక్‌సత్తా రాష్ట్ర కార్యదర్శి కోదండ రామారావు, జిల్లా అధ్యక్షుడు కొండా శివరామిరెడ్డి, కార్యవర్గ సభ్యుడు ఒంటేరు శ్రీనివాసరావు, మహిళా ప్రతినిధి రమణి, లోక్‌సత్తా బాధ్యులు బెజవాడ బ్రహ్మాచారి, దాసరి గంగారాం, డా॥ జి. చిన్నపరెడ్డి, చిట్టేలు రవి, షేక్ పరేదు, బాల పేరిరెడ్డి దూదేకుల ప్రభు హుస్సేన్, తెలకపల్లి బాబిగారు, చెండూరి నాగరాజు, డాక్టర్ శ్రీను శావల్యపురం డెమొక్రటిక్ యూత్ కార్యకర్తలు ఈ సమావేశంలో పాల్గొన్నారు. ✪

# మహబూబ్‌నగర్ జిల్లాలో డా॥ జె.పి. పర్యటనకు విశేష జనస్పందన

రెండు సంవత్సరాల ఆరునెలల తరువాత జరిగిన డా॥ జయప్రకాష్ నారాయణ్ మహబూబ్‌నగర్ జిల్లా పర్యటన ఇటు బాధ్యులలోను అటు కార్యకర్తలలో, క్రియాశీల సభ్యులలో నూతన ఉత్తేజాన్ని కల్గించింది. ఫిబ్రవరి 16 ఉదయం 9.00 గం॥లకు జిల్లా ముఖద్వారం షాద్‌నగర్ లో డా॥ జె.పి., రాష్ట్ర ప్ర.కా॥ భండారి అంకయ్య జోనల్ కో ఆర్డినేటర్ కె. శ్రీనివాస్‌రావ్ లకు జిల్లా అధ్యక్షులు , కార్యదర్శి మరియు మండల అధ్యక్షులు యం.జి.ఆర్.బాబు, కార్యదర్శి, డి.యం.వి. రాజు షాద్‌నగర్ ప్ర॥సం॥ అధ్యక్షులు డా॥ ప్రేమ్ సాయి కుమార్, కార్యదర్శి, డా॥ దిలీప్‌చంద్ర, క్రియాశీల సభ్యులు, కె.ఎస్.రామ్ ఆధ్వర్యంలో ఎలికట్ట గ్రామ యువకార్యకర్తలు, 5 కి.మి॥లు పాదయాత్రగా వచ్చి ప్రజలతో కలిసి, మండల ప్రజా పరిషత్ కార్యాలయం ముందు స్వాగతం పలికారు. సుమారు 800 మంది (కార్యకర్తలు-యువకులు -ప్రజలు-ప్రతికా విలేకరులు-పురప్రముఖులు)పాల్గొన్నారు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పరిచయ వాక్యాలతో ప్రారంభమైన సభలో డా॥ జయప్రకాష్ " నవతరానికి లోక్‌సత్తా పిలుపు, ప్రజారాజ్యం" శిక్షణ అనే అంశంపై ప్రసంగించారు. తరువాత కార్యకర్తలతో ముఖాముఖి కార్యక్రమం జరిగింది.

11-20 ని॥లకు షాద్‌నగర్ నుండి బయలుదేరి 12 గం॥లకు జడ్చర్ల లోని టి.బి.లో క్రియాశీల సభ్యులు-ప్రతినిధులు - పత్రికలవారితో తేనీటి విందు లో పాల్గొన్నారు.మండల లోక్‌సత్తా అధ్యక్షులు ఈశ్వర్, పిరాన్, సత్యనారాయణ, మహిళా సభ్యులు ఉన్నారు.

అక్కడి నుండి, మూసాపూట గ్రామంలోని "ఆదర్శమహిళా సమైక్య హాజరయ్యారు.సమావేశానికి సమైఖ్య మహిళా వివిధ గ్రూపులకు చెందిన 350 మంది మహిళా సంఘాల ప్రతినిధులు లోక్‌సత్తా ఉపాధ్యక్షురాలు శ్రీమతి లక్ష్మీశేఖర్, కార్యదర్శి , శ్రీమతి నందాసాయిబాబు, మహిళా ప్రతినిధి శ్రీమతి మణెమ్మ ఆదర్శమహిళా అధ్యక్షురాలు విమలమ్మ, కార్యదర్శి నర్మదాదేవి, మరియు వివిధ మండలాల లోక్‌సత్తా బాధ్యులు - క్రియాశీల సభ్యులు డా॥ జయప్రకాష్ ను సాదరంగా ఆహ్వానించారు. " జననాట్యమండలి " వారు జానపద గీతాలతో అలరించారు. శ్రీ.కె. శ్రీనివాస్ రావు పరిచయ వాక్యాలతో ప్రారంభమై మహిళాసాధికారత, సామాజిక స్పృహ మహిళలు-రాజకీయం, స్వయం శక్తితో మహిళలు అంశాలపై విస్తృతమైన ప్రసంగం జరిగింది. తదుపరి సభికుల నుండి వచ్చిన పలు ప్రశ్నలకు సమాధానాలు ఇచ్చారు.

అటునుండి 3-30 కి బయలుదేరి జిల్లా లోక్‌సత్తా కార్యాలయం రామా ఇంజనీరింగ్ ఆవరణలో ఏర్పాటు చేసిన స్వాగత సభకు చేరుకోగా మాజీ పట్టణ మున్సిపల్ చైర్మన్ శ్రీ బెక్కరి బాల్ కిష్టారెడ్డిగారు, కంపెనీ ఎం.డి జిల్లా లోక్‌సత్తా కార్యదర్శి బెక్కరి రాంరెడ్డి స్వాగతం పలికారు. 3-45 ని॥లకు అక్కడి నుండి ఒక వంద ద్విచక్ర వాహనాలపై లోక్‌సత్తా కార్యకర్తలు, లోక్‌సత్తా జండాలు పట్టుకొని ఊరేగింపుగా బయలుదేరారు. మార్గమధ్యమున "తెలుగుతల్లి " విగ్రహానికి మరియు "అంబేద్కర్ విగ్రహానికి " పూల మాలలు వేసి, నగరమధ్యమమున ఉన్న " జాతిపిత గాంధీజీ విగ్రహానికి వందలకొద్ది పుర ప్రజలు సమక్షంలో పూలమాలను జిల్లా అధ్యక్షులు డా॥ కె. ఎన్. సోమశేఖర్ అందించగా డా॥ జె.పి. గారు పూలమాలను వేశారు. అక్కడి నుండి నడుచుకుంటూ ముందు ద్విచక్ర వాహనాల కాన్వాయ్ నడుస్తుండగా లోక్‌సత్తా సభ్యులతో మున్సిపల్ టౌన్‌హాల్ సమావేశమందిరం వరకు వెళ్ళారు. అక్కడ మహబూబ్‌నగర్ లోక్‌సత్తా కమిటీ అధ్యక్షులు, - అక్కినేని నారాయణ రావు, కార్యదర్శి, సుదర్శనరావ్, జగన్నాధం, తిరుపాలయ్య - జె.పి. సత్యనారాయణ తదితరులు డా॥ జె.పి. భండారి అంకయ్యగారు కె. శ్రీనివాస్‌రావ్‌లను, జిల్లా అధ్యక్షులు కార్యదర్శి తదితరులను తోడ్కొనిపోయి అక్కడ ఏర్పాటు చేసిన ఫోటో ఎగ్జిబిషన్ చూపించారు. జానపద కళాకారుల పాటల అనంతరము పట్టణ లోక్‌సత్తా అధ్యక్షులు అక్కినేని నారాయణ రావు ప్రసంగించారు.

డా॥ జయప్రకాష్ నారాయణ్ "ప్రజలు నేటి ప్రజాస్వామ్యం రాజకీయాలు" యువతరానికి "ప్రజారాజ్యం" అనే అంశాలపై ప్రసంగిస్తూ మధ్యమధ్యన చిన్న చిన్న కథలు వాస్తవ సంఘటనలు వివరిస్తుంటే ప్రజల కరతాళా ధ్వనులు మారుమ్రోగాయి. సమావేశానికి ఎక్కువ సంఖ్యలో జిల్లా నలుమూలలనుండి, లోక్‌సత్తా సభ్యులు అభిమానులు, పురప్రముఖులు, స్వాతంత్ర్య సమరయోధులు, విద్యాధికులు, వ్యాపారులు, పదవీవిరమణ చేసిన ఉద్యోగులు ఉపాధ్యాయులు స్వచ్ఛంద సంస్థల నాయకులు, విద్యార్థులు మహిళలు, పాల్గొన్నారు. ఈ సమావేశానికి దాదాపు వేయిమంది హాజరు అయినారు. ✪

# మున్సిపల్ సేవలలో అలసత్వానికి

## అధికారులు చెల్లించిన మూల్యం

## రూ॥ 2850/-

**తెలుసుకోదగ్గ సమాచారం**

రంగారెడ్డి జిల్లా కుత్బుల్లాపూర్ పట్టణంలో నివసించే యు.వెంకట్‌రావు, టి. నర్సింహ, సి.అరుణ తమ ఆస్తి పన్ను మదింపు కోసం నవంబర్ 8న మున్సిపల్ కార్యాలయంలోని పౌరసేవకేంద్రంలో దరఖాస్తులు అందచేశారు. రశీదు తీసుకున్నారు. లంచాలకు అలవాటు పడిన ఉద్యోగులు ఎప్పటిలాగే ఆ దరఖాస్తులను పక్కన పడేశారు. సిటిజన్స్ ఛార్టరు ప్రకారం 15 రోజులలో ఆస్తిపన్ను మదింపు చేయాల్సిఉండగా, గడువు గడిచిపోయినా మున్సిపల్ ఉద్యోగుల నుండి ఎలాంటి స్పందన లేదు. ఆఫీసు చుట్టూ తిరిగి తిరిగి వేసారిన ఆ ముగ్గురు లోక్‌సత్తా పట్టణ ప్రజాసంఘం దృష్టికి ఈ సమస్యను తీసుకువచ్చారు. దానిపై స్పందించిన ప్రజాసంఘం అధ్యక్షులు బాల్‌నర్సయ్య, జిల్లా అధ్యక్షులు రవీందర్ సలహా మేరకు రామిరెడ్డి, అనిల్ అనే కార్యకర్తలను మున్సిపల్ కార్యాలయానికి పంపించి విషయం తెలుసుకున్నారు. మున్సిపల్ కమీషనర్ రఘుప్రసాద్‌ను కలిసి వివరణ కోరడం జరిగింది. దానిపై స్పందించిన కమీషనర్ వెంటనే ఆస్తిపన్ను మదింపు చేయవలసిందిగా ఆదేశించారు. సిటిజన్స్ ఛార్టరు ప్రకారం 19 రోజులు ఆలస్యం అయినందుకు ఒక్కొక్క దరఖాస్తు దారునికి రోజుకి 50 చొప్పున రూ. 950 /- నష్టపరిహారం చెల్లించ వలసిందిగా ఆదేశించారు. ముగ్గురికి కలిపి రూ. 2850 /- లను సంబంధిత బిల్లు కలెక్టర్ జీతం నుండి మినహాయించవలసిందిగా ఆదేశించారు. ఇది కుత్బుల్లాపూర్ పట్టణ లోక్‌సత్తా ప్రజాసంఘం సాధించిన విజయం. రాష్ట్రంలోని మిగతా అన్ని పట్టణ సంఘాలు ఇలాగే స్పందిస్తే సిటిజన్ ఛార్టర్‌ను కొంతమేరకైనా ప్రజలు ఉపయోగించుకునేలా చేయవచ్చు.

సిటిజన్స్ ఛార్టర్ ప్రకారం జనన తేది ధృవీకరణ పత్రం , మరణ ధృవీకరణ పత్రం దరఖాస్తు చేసిన 5 రోజులలో జారీ చెయ్యాలి. ఇంటికి నీటి సరఫరా కనెక్షన్, సాధారణశ్రేణి అయితే 30 రోజులు, ప్రైవేటు అయితే 10 రోజులలో ఇవ్వాలి. ఆస్తిపన్ను మదింపు, భవన నిర్మాణ అనుమతులు 14 రోజులలో జారీ చెయ్యాలి. అలా సేవలందించకపోతే ఆలస్యమైన ప్రతిరోజుకి రూ.50/- చొప్పున నష్టపరిహారం చెల్లించవలసిఉంది. ✪

---

### అందరికీ విద్య అందించలేకపోతే

# నేతలు బాధ్యతల నుంచి తప్పుకుంటే మంచిది: హైకోర్టు

పౌరులందరికీ వైద్యం, విద్య అందించాలన్న రాజ్యాంగ లక్ష్యాలను ఆచరణలో పెట్టలేని రాజకీయ నాయకులంతా తమ బాధ్యతల నుంచి తప్పుకుంటే మంచిదని హైకోర్టు వ్యాఖ్యానించింది. జంటనగరాల్లో కనీస సౌకర్యాలు లేకుండా విద్యాసంస్థలను ఏర్పాటు చేయడంపై దాఖలైన ప్రజాప్రయోజన వ్యాజ్యం మంగళవారం విచారణకు వచ్చింది. పేదలందరికీ విద్య అందించాలని, లేనప్పుడు రాజకీయ నేతలు తమ పదవులకు రాజీనామా చేయడమే శ్రేయస్కరమని ప్రధాన న్యాయమూర్తి జిఎస్. సింఘ్వీ, న్యాయమూర్తి జి. భవానీప్రసాద్‌లతో కూడిన ధర్మాసనం అభిప్రాయపడింది. ఆటస్థలాలు, గ్రంథాలయాలు లేకుండా విద్యాసంస్థలకు అనుమతులు మంజూరు చేస్తే పిటి ఉష లాంటి క్రీడాకారులు ఎలా తయారౌతారని, ఆసక్తి ఉన్నా సౌకర్యాలు లేకపోతే ప్రయోజనం ఏమిటని ప్రశ్నించింది. ఒక తరగతి గదిలో 45 మంది పిల్లలు ఉంటే వారి ఆరోగ్యం ఏం కావాలని అడిగింది.

స్వలాభాపేక్షతో విద్యా సంస్థలను ఏర్పాటు చేస్తున్నారని తప్పుపట్టింది. ఇకపై ఏర్పాటు చేయబోయే విద్యాసంస్థలు నిబంధనలకు అనుగుణంగా ఉండకపోతే గుర్తింపు అనుమతి ఇవ్వరాదని, ఒకవేళ ఇస్తే పాఠశాల విద్యాశాఖ డైరెక్టర్ వ్యక్తిగతంగా బాధ్యత వహించాల్సి వస్తుందని హెచ్చరించింది.

నిర్దిష్ట గడువును ఎంచుకుని ప్రస్తుతం ఉన్న విద్యాసంస్థలన్నింటికీ ఒక దారికి తేవాలని, ఇందుకు సంబంధిత అధికార్లను బాధ్యుల్ని చేయాలని పేర్కొంది. ఈ ఆదేశాలు జంటనగరాలకే పరిమితం కాదని రాష్ట్రమంతటికీ అమలు చేయాలని ఉత్తర్వులిచ్చింది.

డిఇఒలు తనిఖీలు నిర్వహించి పాఠశాలలపై నివేదిక సమర్పించాలని పేర్కొంది. పాఠశాలలపై సీనియర్ న్యాయవాది మనోహర్ (ఎమికస్‌క్యూరీ) సూచనలు చేయాలని హైకోర్టు కోరింది.

# సూక్తులు

- చక్కగా జీవించే వారికి అన్ని రకాల జీవితమూ మంచిదే - జాన్సన్
- జీవిత సమస్యలకు పుస్తకాల్లో సమాధానాలు ఉండవు - కిర్క్‌గార్డ్
- అందరూ ఎక్కువ కాలం జీవించాలనుకునే వారే కానీ చక్కగా జీవించాలనుకునే వారు అరుదు. - జాన్‌హగ్స్
- మనుషులు వంతెనలు కాక గోడలను నిర్మించుకుంటున్నారు. కాబట్టే ఒంటరి వాళ్ళయిపోతున్నారు. - జె.ఎఫ్. న్యూటన్
- జీవించడానికి తినాలే తప్ప, తినడానికి జీవించకూడదు. - ఫ్రాంక్లిన్
- కొన్ని పుస్తకాను రుచిచూసి వదిలేయాలి. కొన్నిటిని చదవాలి. చాలా తక్కువ పుస్తకాలను క్షుణ్ణంగా చదివి జీర్ణం చేసుకోవాలి. - బేకన్
- పుస్తకాలు లేని ఇళ్లు కిటికీలు లేని గదిలాంటిది - మాన్
- జీవిత జ్ఞానం లేకపోతే పుస్తకాలు నిష్ప్రయోజనమైనవే - సామ్యుయేల్ జాన్సన్
- మనమంతా వృద్ధులమవుతాము కానీ విజ్ఞులం అవలేము - గోతే
- ప్రగతికి శాంతి అత్యవసరం -బాబూ రాజేంద్రప్రసాద్
- బలప్రయోగం ద్వారా కాక అవగాహనతోనే శాంతిని సాధించగలం - ఐన్‌స్టీన్
- తమను విమర్శించండి అని అడిగే వాళ్ళంతా నిజానికి పరోక్షంగా పొగడ్తలు ఆశిస్తున్నారు. - సోమర్సెట్ మామ్

# కూనలమ్మ పదాలు - ఆరుద్ర

బ్రూటు కేసిన ఓటు
బురదలో గిరవాటు
కడకు తెచ్చునుచేటు
ఓ కూనలమ్మ

జనులు నమ్మేడి వరకు
కనులు తెరవని వరకు
వెలుగు నకిలీ సరుకు
ఓ కూనలమ్మ

లంచమనియెడి ఉప్పు
క్లార్కు తింటే తప్పు
ఘనుడు తింటే మెప్పు
ఓ కూనలమ్మ

తగిన సమయము చూచి
తాను వేయును వేచి
పొలిటిక్సుల బూచి
ఓ కూనలమ్మ

కసిని పెంచే మతము
కనులు గప్పె గతము
కాదు మనకభిమతము
ఓ కూనలమ్మ

లంచమనియెడి పుట్టి
మంచమేమిటి, గట్టి
ఇనుపమేకుల తొట్టి
ఓ కూనలమ్మ

ఆశ పెరిగిన నాడు
అహము పెరిగిన నాడు
తనకు తానే కీడు
ఓ కూనలమ్మ

రాక్ష సత్వము పోయి
రాచరికములు పోయి
ప్రజలదే పై చేయి
ఓ కూనలమ్మ

కోర్టు కెక్కినవాడు
కొండ నెక్కినవాడు
వడివడిగ దిగిరాడు
ఓ కూనలమ్మ

# ప్రజారాజ్యం-జిల్లాస్థాయి శిక్షకులకు శిక్షణ

## జిల్లాలవారీ శిక్షణ తేదీలు / శిక్షణకు వెళ్ళే రాష్ట్ర బాధ్యులు

| | జిల్లాపేరు | శిక్షణ తేదీలు | బాధ్యులు |
|---|---|---|---|
| 1 | మెదక్ | ఫిబ్రవరి 10,11 శుక్ర, శని | భండారి అంకయ్య<br>పి. కోదండ రామారావు<br>బండారు రామ్మోహన్‌రావు |
| 2 | చిత్తూరు<br>(తిరుపతి) | మార్చి 2,3 గురు శుక్ర | డి.వి.వి.యస్. వర్మ<br>ఎమ్. బసవపున్నారావు<br>డి. సోమసుందర్<br>సి.ఎల్లయ్య |
| 3 | పశ్చిమ గోదావరి | మార్చి 4,5 శని. ఆది | డి.వి.వి.యస్. వర్మ<br>ఎమ్. బసవపున్నారావు<br>పాలడుగు చంద్రమౌళి<br>డి. సోమసుందర్ |
| 4 | కరీంనగర్ | మార్చి 4,5 శని. ఆది | భండారి అంకయ్య<br>పి. కోదండ రామారావు<br>టి. రాజమౌళి |
| 5 | ఆదిలాబాద్ (తూర్పు)<br>మంచిర్యాల | మార్చి 4,5 శని. ఆది | బండారు రామ్మోహన్‌రావు<br>కె. శ్రీనివాసరావు<br>కార్తీక్ |
| 6 | తూర్పు గోదావరి | మార్చి 5,6 ఆది, సోమ | డి.వి.వి.యస్. వర్మ<br>బి.ప్రసాదరావు<br>పాలడుగు చంద్రమౌళి<br>డి. సోమసుందర్ |
| 7 | నల్గొండ | మార్చి 8,9 బుధ,గురు | పి. కోదండ రామారావు<br>బండారు రామ్మోహన్‌రావు<br>టి.ఎల్. నరసింహారావు |
| 8 | నిజామాబాద్ | మార్చి 11,12 శని, ఆది | డి.వి.వి.యస్. వర్మ<br>బండారు రామ్మోహన్‌రావు<br>టి. రాజమౌళి |
| 9 | వరంగల్ | మార్చి 11,12 శని, ఆది | భండారి అంకయ్య<br>పి. కోదండ రామారావు<br>టి.ఎల్. నరసింహారావు |
| 10 | కృష్ణా | మార్చి 11,12 శని, ఆది | ఎమ్.బసవపున్నారావు<br>డా॥ పి. చంద్రమౌళి<br>డి. సోమసుందర్ |
| 11 | ఆదిలాబాద్ (పశ్చిమ)<br>ఆదిలాబాద్ | మార్చి 12,13 ఆది, సోమ | డి.వి.వి.యస్. వర్మ<br>బండారు రామ్మోహన్‌రావు<br>టి. రాజమౌళి |

# ప్రజారాజ్యం-జిల్లాస్థాయి శిక్షకులకు శిక్షణ

## జిల్లాలవారీ శిక్షణ తేదీలు / శిక్షణకు వెళ్ళే రాష్ట్ర బాధ్యులు

| | జిల్లాపేరు | శిక్షణ తేదీలు | బాధ్యులు |
|---|---|---|---|
| 12 | కడప | మార్చి 14,15 మంగళ,బుధ | భండారి అంకయ్య<br>పి. కోదండ రామారావు<br>కె. శ్రీనివాసరావు<br>సి. ఎల్లయ్య |
| 13 | విశాఖపట్నం | మార్చి 17,18 శుక్ర,శని | డి.వి.వి.యస్. వర్మ<br>భండారి అంకయ్య<br>పి. కోదండ రామారావు (శ్రీకాకుళం)<br>బండారు రామ్మోహన్‌రావు<br>(విజయనగరం)<br>డి. సోమసుందర్ (విశాఖపట్నం)<br>ఎమ్.వి.యస్.రాయ్<br>ఎమ్.వి.యస్.యస్. శాస్త్రి |
| 14 | విజయనగరం | మార్చి 18, 19 శని. ఆది | |
| 15 | శ్రీకాకుళం | మార్చి 18,19 శని, ఆది | |
| 16 | కర్నూలు | మార్చి 22, 23 బుధ,గురు | బండారు రామ్మోహన్‌రావు<br>డి. సోమసుందర్<br>సి. ఎల్లయ్య |
| 17 | మహబూబ్‌నగర్ | మార్చి 25,26 శని. ఆది | భండారి అంకయ్య<br>కె. శ్రీనివాసరావు<br>తుమ్మనపల్లి శ్రీనివాస్ |
| 18 | రంగారెడ్డి | మార్చి 25,26 శని,ఆది | డి.వి.వి.యస్. వర్మ<br>కె. శ్రీనివాసరావు<br>టి. రాజమౌళి |
| 19 | ఖమ్మం | మార్చి 25,26 శని,ఆది | టి.ఎల్. నరసింహారావు<br>బండారు రామ్మోహన్‌రావు<br>డి. సోమసుందర్ |
| 20 | ప్రకాశం | మార్చి 25,26 శని,ఆది | పి. కోదండ రామారావు<br>ఎమ్. బసవ పున్నారావు<br>రామ్ గోపాల్‌రెడ్డి |